గ్రూప్ - 2 కరెంట్ అఫైర్స్ స్పెషల్

జూన్ 2011 - జూన్ 2012

నియామకాలు

- భారత దౌత్యవేత్త అతుల్ ఖేర్‌ను ఛేంజ్ మేనేజ్‌మెంట్ టీమ్(సీఎంటీ) అధిపతిగా జూన్ 2న ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ బాన్-కీ-మూన్ నియమించారు.
- ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌గా దక్షిణకొరియాకు చెందిన బాన్-కీ-మూన్ జూన్ 21న రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఓ.) డైరెక్టర్ జనరల్‌గా బ్రెజిల్‌కు చెందిన జోస్ గ్రజియానో జూన్ 26న ఎన్నికయ్యారు.
- అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్)తొలి మహిళా ఎండీగా ఫ్రాన్స్ ఆర్థిక మంత్రి క్రిస్టీన్ లగార్డ్ జూన్ 28న నియమితులయ్యారు.
- విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా 1974బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి రంజన్ మథాయ్ నియామకం.
- సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్(సీవీసీ)గా 1972 బ్యాచ్‌కు చెందిన హర్యానా కేడర్ ఐపీఎస్ అధికారి ప్రదీప్ కుమార్ ఎంపికయ్యారు.
- నూతన సొలిసిటర్ జనరల్‌గా సీనియర్ న్యాయవాది రోహింటన్ నారిమన్ జూలై23న నియమితులయ్యారు.
- చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ (సీఓఎస్‌సీ) కొత్త అధిపతిగా నావికా దళ అధిపతి అడ్మిరల్ నిర్మల్ వర్మ జూలై 29న బాధ్యతలు స్వీకరించారు.
- కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) నూతన చైర్మన్‌గా ఎంసీ జోషి ఆగస్టు 1న బాధ్యతలు చేపట్టారు.
- జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా రాజస్థాన్‌కు చెందిన మమతా శర్మ ఆగస్టు 2న బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్లపాటు పదవిలో ఉంటారు.
- వైస్ అడ్మిరల్ ఆర్.కె.ధోవన్ నౌకాదళం వైస్ చీఫ్‌గా ఆగస్టు 31న బాధ్యతలు చేపట్టారు.
- కామన్వెల్త్ సెక్రటరీ జనరల్‌గా ఉన్న భారత దౌత్యవేత్త కమలేష్ శర్మను ఆ పదవిలో మరో

నాలుగేళ్లు కొనసాగించేందుకు చోగమ్ నిర్ణయించింది. తాజా నిర్ణయంతో 2012 ఏప్రిల్ నుంచి మరో నాలుగేళ్లు కామన్వెల్త్ సెక్రటరీ జనరల్‌గా శర్మ వ్యవహరిస్తారు.

- ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల నిధి(యునిసెఫ్) భారత ప్రతినిధిగా బాలీవుడ్ నటుడు అమిర్ ఖాన్ ఎంపికయ్యాడు.
- టాటా గ్రూప్ సంస్థల చైర్మన్‌గా సైరస్ పల్లోంజీ మిస్త్రీ ఎంపికయ్యారు.
- అమెరికాలోని భారత సంతతికి చెందిన ప్రముఖ న్యాయవాది ప్రీతా బన్సల్‌ను ఆ దేశ అడ్మినిస్ట్రేటివ్ కాన్ఫెరెన్సివ్ సలహా మండలి సభ్యురాలిగా.. అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు.
- భారత్‌లో అమెరికా రాయబారిగా నాన్సీ జె.పావెల్ నియమితులయ్యారు.